
### శ్రీ శుభకృత్ నామ సంవత్సర

Mulugu.com
Official website of Sri Mulugu Ramalingeshwara Vara Prasad

# శుభతిథి పంచాంగము

Mulugu.com
Official website of Sri Mulugu Ramalingeshwara Vara Prasad

## 2022 2023







శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారు



## WORLD TOP ASTROLOGER

మహోపాధ్యాయ, శైవ శాక్తేయ హోమక్రతు బ్రహ్మ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి**



సహకారం
శ్రీమతి ములుగు శివజ్యోతి (గొడవర్తి)
(ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి)

YouTube
For Weekly and Daily Rasiphalalu Please SUBSCRIBE to CHANNEL
https://www.youtube.com/muluguastro

DOWNLOAD NOW
Mulugu Astro App
Available now ios and google play store
Available on iTunes
ANDROID APP ON Google play

మహామహోపాధ్యాయ, శైవశాక్తేయ హోమక్రతు బ్రహ్మ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి




WORLD TOP ASTROLOGER

## పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

# శ్రీ శుభకృత్‌నామ సంవత్సర

# శుభతిథి పంచాంగము



**2022**



**2023**



సహకారం

శ్రీమతి ములుగు శివజ్యోతి

(ములుగు సిద్ధాంతి గారి అమ్మాయి)


పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

ఇ.నెం. 8-2-608/27, మస్తాన్ మాన్షన్, గఫర్‌ఖాన్ కాలనీ

రోడ్డ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34, తెలంగాణ, ఇండియా

ఫోన్ నెం : 84669 32223/ 2224/ 2225, 77318 81113, 90141 26121

USA : +1 503 419 6489

E-mail : info@mulugu.com, support@mulugu.com

Visit us : www.mulugu.com





For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

# ముందుమాట

శంభోమహాదేవ

ప్రియమైన పాఠకులకు,

ములుగు రామలింగేశ్వర వరప్రసాదు నమస్కారములు

మీ అందరి నిజమైన ప్రేమాభిమానాలతో జ్యోతిషశాస్త్రంలో నేను చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. ఈ శాస్త్రం మీద నమ్మకం లేని వాళ్ళు కూడా నమ్మలేని విషయాలు నిజం అయ్యాయి. ఫలించిన జోస్యాల ఘనత ఈ శాస్త్రాన్ని మనకు అందించిన మహర్షులది. ఫలించని జోస్యాలకు నా పరిజ్ఞాన లోపమే కారణము. **అమెరికా అధ్యక్షులు జోబైడెన్ నిర్ణయాల వల్ల విమర్శలు వస్తాయని, కొన్ని అల్లకల్లోలాలు జరుగుతాయని అన్ని పంచాంగాలలోనూ వ్రాయడం జరిగింది. తమిళనాడులో డి.యం.కె, పాండిచ్చేరిలో ఎన్.డి.ఏ, అస్సాంలో బి.జే.పి, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, కేరళలో ఎల్.డి.ఎఫ్ అధికారంలోకి వస్తాయన్న విషయం ఒక సం॥రం ముందుగానే తెలియజేయడమైనది. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ ఎడ్యురప్ప జాతకంలో గ్రహగతులు బాగాలేవని, ఆయుర్వేదానికి మహర్దశ పడుతుందని చెప్పడం, దేశం దృష్టి అంతా ఆయుర్వేదం వైపు మళ్లడం మీకు తెలిసిందే. తాలిబాన్లు విజృంభిస్తారని, కాందహార్‌లో తాలిబాన్లు విధ్వంసం సృష్టిస్తారని పంచాంగంలో స్పష్టంగా వ్రాయడం జరిగింది.** ఈ ఘనత శ్రీ పార్వతీపరమేశ్వరుల సంపూర్ణ కటాక్షం మాత్రమే. నేను నిమిత్తమాత్రుడను. తప్పిన జోస్యాలు కూడా ఉన్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్.డి.ఏ. కూటమి గురించి నేను చెప్పిన జోస్యాలు విఫలమయ్యాయి. వీలైనంత వరకు ప్రతి సంవత్సరం మీకు ఉపయోగపడే అంశాలు, వ్యాసాలు, నివారణోపాయాలు నా పరిజ్ఞానం సహకరించిన మేరకు తెలియజేస్తున్నాను. అందరి సమస్యలు పరిష్కరించగల సామర్థ్యం, అందరికీ సలహాలు చెప్పగల పరిజ్ఞానము, మహిమ గల వస్తువులు నా దగ్గర లేవు. అనువంశిక పరిజ్ఞానముతో నాకు తోచిన పరిధిలో, భగవంతుడు అనుగ్రహించిన మేరకు నా పరిజ్ఞానము సహకరించిన మేరకు నిజాయితీగా శాస్త్రకారునిగా నా సేవలు అందించగలను. **యజ్ఞయాగాది క్రతువులు వాటిఫలితాలు పరమేశ్వరుని ఆధీనం ఈ విషయంలో నేను నిమిత్తమాత్రుడను.** నేను చెప్పిన జ్యోతిష్యఫలితాలు మీ ముందున్నాయి. కొన్ని సంవత్సరాలుగా నేను వ్రాసినవి, చెప్పినవి ఏ మేరకు ఫలించాయో మీకు తెలుసు. ముఖస్తుతి జ్యోతిష ఫలితాలు చెప్పడం మొదటి నుండీ నా విధానానికి వ్యతిరేకం. ఇతరులకు నచ్చినా నచ్చకపోయినా స్పష్టంగా చెప్పడం నా విధానం. అదే విధానంలో ఈ సంవత్సరం పంచాంగంలో కొన్ని విషయాలు వివరించాను. ఈ శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం మీకు అన్ని విధాలా బాగుండాలని ఆ పార్వతీపరమేశ్వరులను ప్రార్థించుచున్నాను. మీ అందరి ఉపయోగార్థం రాహు-కేతువులు సమస్త ప్రభావాలు, అంగారకుడు, శుక్రుడు పుస్తకాలు విడుదల చేశాను. త్వరలో జాతకాలు-జీవితాలు పుస్తకం విడుదల చేస్తాను. శని భగవానుడి గురించి రాసిన పుస్తకం కూడా విడుదల చేస్తాను. నా రచనలను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

అస్మత్ గురు పితామహులు, పితామహి **కీ.శే. తాతగారు శివశ్రీ ములుగు నాగ లింగయ్య** గారు, వారి ధర్మపత్ని మా బామ్మగారు **భ్రమరాంబ** గార్ల మరియు కీర్తిశేషులు **మా తల్లిదండ్రులైన ములుగు అన్నపూర్ణమ్మ-విశ్వనాథం** గారి దయావిశేషములతో సంప్రాప్తించిన పరిజ్ఞానంతో జ్యోతిష్య శాస్త్ర సేవ చేసుకుంటున్నానని ఈ సందర్భంగా మీ అందరి సమక్షంలో నా పూర్వీకుల పేర్లు పునశ్చరణ చేయుచున్నాను.

**ముఖ్య గమనిక :-** సిజేరియన్ ముహూర్తాలు, కోడిపందాలకు, గుర్రపు పందాలకు, లాటరీలకు, బెట్టింగులకు, పేకాట, పులిజూదం వంటి విషయాలకు జ్యోతిషశాస్త్ర సలహాలు చెప్పలేను దయచేసి అడగవద్దు.

ఈ శ్రీ శుభకృత్‌నామ సంవత్సర పంచాంగాన్ని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి
దివ్య పాదారవిందములకు సమర్పిస్తున్నాను.

జన విధేయుడు

**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి.**

జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

**శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి దివ్య పాదారవిందములకు సమర్పణ**



శంభోమహాదేవ

# నాన్నగారికి నమస్కరిస్తూ...



**మా** నాన్నగారు శ్రీ జ్ఞానప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి కీ॥శే॥ శ్రీ ములుగు రామలింగేశ్వర వర ప్రసాదు సిద్ధాంతి గారు జ్యోతిష్య శాస్త్రంలో కొన్ని కొత్త అధ్యాయాలు వ్రాశారు. అందరికీ అర్థంకాదు అనుకునే శాస్త్రాన్ని ఆయన సామాన్య మానవుడికి అందుబాటులోకి తీసుకువచ్చారు. అందరూ దీనివలన బాగుండాలని, బాగుపడాలని ఆయన అనుకున్నారు. ఆయన అంతా ఇంతా అని శ్రమించలేదు, ఒకరోజు, రెండు రోజులు కాదు, కొన్ని సంవత్సరాల పాటు అహర్నిశలు శ్రమించారు. దానిగురించి కష్టపడ్డారు. మహర్షులు గొప్ప యాగాలు చేశారని మనం గ్రంథాలలో చదువుకున్నాము. ఒక మనిషి ఒక మహాయజ్ఞాన్ని ప్రారంభించి దానికి తన జీవితాన్ని, సమయాన్ని, శక్తిని హవిస్సుగా ధారపోశారు. జీవితపర్యంతం ఆ కార్యం కోసం కష్టపడి చివరి రోజున కూడా తన కర్తవ్యాన్ని నిర్వర్తించుకొని, తన జీవితాన్ని లింగైక్యం చేసుకున్నారు. ఆ కృషి, ఆ పట్టుదల, వృత్తిపట్ల భక్తి శ్రద్ధలు, అంకితభావం, శాస్త్రం పట్ల అచంచలమైన విశ్వాసం అనన్యసామాన్యం చూసి ఆశ్చర్యపోయిన వాళ్ళు కొన్ని వేల మంది ఉన్నారు.

నాన్న ఎందుకు ఇంతరాత్రిపూట కష్టపడుతున్నావు? విశ్రాంతి తీసుకోవచ్చు కదాని అడిగినప్పుడు నువ్వుండమ్మా ! పెద్దాయన(శివయ్య) ఎప్పుడు పిలుస్తారో, ఈలోపల నా పరిజ్ఞానం, దైవానుగ్రహం కలిగినంత మేరకు నన్ను రాయనివ్వు. నేను ఇక్కడ రాసిపెడతాను. ఆ తర్వాత నువ్వు చూసుకో అని ఆయన కొన్ని వందలసార్లు అన్నారు. నాన్న అలాంటి మాటలు అనకండి, నాకు బాధగా ఉంటుంది అని అనే దానిని. తప్పదమ్మా ! కొన్ని మనకు నచ్చవచ్చు, కొన్ని మనకు నచ్చకపోవచ్చు. ప్రకృతి ధర్మం అందరికీ సమానమే కదా. ఉండటానికి అవకాశం వచ్చినప్పుడు, వెళ్ళడానికి కూడా అవకాశం వస్తుంది. కానీ ఇక్కడ మనిషి చేసే పనులు ఏమిటి ? మంచి చెడులు, బాధ్యతగా ఉన్నాడా? లేడా? అనేది ప్రధానంగా ఆ పరమేశ్వరుడు చూస్తాడు కదా. శివయ్య దగ్గరకు వెళ్ళినప్పుడు నువ్వు ఏం చేశావు అని నీ నోటితో నువ్వు చెప్పు అని అడిగినప్పుడు ఏం చెప్పాలి ? అయ్యా మీరు ఇంత గొప్ప జీవితం ఇచ్చారు కానీ నేను మూర్ఖుడను, మొత్తం నాశనం చేశాను అని ఎలా చెప్పగలను ? అందుకే మనం మంచి పనులు చేయాలి, మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, సహోదరసహోదరీ వర్గం, స్నేహితులు, సన్నిహితులు, భార్య, భర్త, పిల్లలు తనతో ఉన్నవారందరికీ తనవంతుగా తనబాధ్యత నిర్వర్తించాలి. వృత్తిపరంగా మనం, మనకి అవకాశం ఉన్నంత వరకు కాదు, అవకాశం లేకపోయినా అవకాశం ఏర్పర్చుకొని మరీ మనం ఆ పని చేయాలి. బహుశ ఆయన మాటలు, ఆయన చేసిన పనులు పెద్దాయన చూశారేమో, ఈ మధ్య కాలంలో ఎంతో మంది చాలా బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. కానీ నాన్నగారు చాలా సునాయాసంగా శివైక్యం చెందారు. మా నాన్నగారి దగ్గరి నుండి ఎన్నో నేర్చుకోవచ్చు. కేవలం ఆయన జ్యోతిష్యశాస్త్రంలో చేసిన పనులు కొన్నిసంవత్సరాల పాటు నాకు, నాబోటి ఎంతోమంది శిష్యులకు మార్గదర్శకంగా ఉంటాయి. ఇది కాక ఒకమనిషి ఎలా బ్రతకాలి ? ఎలా ఉండాలి? తన ఆలోచనలు ఎలా ఉండాలి? అన్నదాని గురించి మా నాన్నగారి జీవితం ప్రత్యక్షంగా చూసినవారు, పరోక్షంగా విన్నవారు ఎంతో నేర్చుకోవచ్చు.

ఆయన కైలాసంలో ఆ పరమశివుడిని ప్రత్యక్షంగా సేవిస్తున్నారని భావిస్తున్నాను. ఆ పరమేశ్వరుడి అనుగ్రహంతో ఆ భ్రమరాంబాదేవి మా నాన్న గారిని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. ఆయన నాకు కేవలం తండ్రి మాత్రమే కాదు. ఒక గురువు, ఒక స్నేహితుడు, యజమాని, కోపిష్టిరుద్రుడు నాన్నగారితో కలిసి పదేళ్ళకు పైగా జ్యోతిష్యశాస్త్రంలోఆయనతో కలిసి ఒక కూతురిగా, శిష్యురాలిగా, సహాయకురాలిగా నేను పనిచేయడమనేది నా పూర్వజన్మ సుకృతం. మా నాన్నగారు, మా అన్నయ్యగారి ఆశీస్సుతో వారు ప్రారంభించిన ఈ సత్కార్యాన్ని వాళ్ళ సంకల్పాన్ని మీ ఆశీర్వచనంతోఆశీస్సులతో, ఆధరాభిమానాలతో నేను ముందుకు తీసుకువెళ్ళదలిచాను. మా నాన్నగారితో కలిసి గడిచిన ఈ సంవత్సరాలు అన్ని రాబోయే నా జీవితంలో వచ్చే సంవత్సరాలకు పునాదులుగా, మార్గదర్శకంగా మారుతాయి. నాకు తెలియని ఎన్నో విషయాలను నాకునేర్పించి, తెలియజేసి, కొన్నివిషయాలలో మరీక్షుణ్ణంగా ఎలా పట్టునిసాధించాలో ఆయన నాకు నేర్పారు. నాకు మా నాన్నగారి అంత స్థాయి, పరిజ్ఞానం, దైవానుగ్రహం కలగాలని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని, శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారిని, మా ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ అలివేలుమంగ, శ్రీపద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని కోరుకుంటూ, మా నాన్నగారు, మా అన్నయ్యగారు నా వెనుక ఉండి నడిపిస్తారని నమ్ముతూ, వారు మొదలుపెట్టిన కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించ పూనుకుంటున్నాను. మీ ఆశిస్సులు, సహాయసహకారాలు, ఆదరాభిమానుల పొందగలను అని ఆశిస్తూ....

ఇట్లు

**మీ ఇంటి ఆడపడుచు**

**శ్రీమతి ములుగు శివజ్యోతి**

## ఇందులో ..........


| | |
|---|---|
| ✿ దైవ ప్రార్థనలు | 5 |
| ✿ శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్ | 5 |
| ✿ శ్రీ సరస్వతీదేవి ప్రార్థన | 7 |
| ✿ శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి | 9 |
| ✿ ప్రతిరోజు రాశిచక్రాలు | 27 |
| ✿ జాతకాలు - జీవితాలు | 47 |
| ✿ రాశి ఫలితాలు - స్త్రీలకు ప్రత్యేక రాశి ఫలితాలు | 54 |
| ✿ శుభప్రదమైన కంకణాలు | 107 |
| ✿ పంచాంగము (2022-2023) | 114 |
| ✿ శ్రీ ఆంజనేయము | 146 |
| ✿ శ్రీ శుభకృత్‌నామ సంవత్సర శుభ ముహూర్తాలు | 155 |
| ✿ శ్రీ శుభకృత్‌నామ సంవత్సరమునందు ముఖ్యమైన పండుగలు | 158 |
| ✿ గౌరీ పంచాంగము | 168 |
| ✿ జనన, మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు | 168 |
| ✿ నక్షత్ర జనన ఫలితాలు | 168 |
| ✿ నామనక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము | 170 |
| ✿ శ్రీ శుభకృత్‌నామ సంవత్సర కర్తరీ నిర్ణయం | 170 |
| ✿ వధూవరుల నక్షత్ర పొంతన | 171 |
| ✿ తారాబలము చూచుకొనే క్రమము | 172 |
| ✿ నవనాయక ఫలితములు | 175 |
| ✿ నవగ్రహ సంచార భాష్యాలు (2022-2023) | 177 |
| ✿ న్యూయార్క్ క్యాలెండర్ (2022-2023) | 189 |


**ఇవే కాకుండా యింకా ఎన్నో అంశాలు....**


**స్వాతి హెర్బల్స్ షాంపూ పౌడర్**

100% హెర్బల్. ప్రకృతి సిద్ధమైన షాంపు. 1% కూడా సింథటిక్ కలవనిది. అపూర్వమైన సహసిద్ధమైన షాంపు. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి.

**శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్**

శివజడ హెర్బల్ హెయిర్ ఆయిల్‌ని ఉపయోగించండి. కెమికల్స్‌కు మీ జుట్టును దూరంగా ఉంచండి. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

**స్వాతి హెర్బల్స్ రుద్రజడ**

జుట్టుకు ఇది సంజీవని. జుట్టు రాలదు. బట్టతల రాకుండా నివారిస్తుంది. ఇది ప్రకృతి సిద్ధమైన వనమూలికలతో తయారు చేయబడినది. కెమికల్స్‌కు మీ జుట్టును బలిచేయకండి.

**లక్ష్మీ ప్రమిదలు**

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక్క నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

**జీవితంలో ఒక్కసారైనా మీ జాతకాన్ని ములుగు సిద్ధాంతి గారికి చూపించాలని అనుకుంటారు. ములుగు సిద్ధాంతి గారు నిజాయితీ పరులు, జ్యోతిష్య బ్రహ్మ, జ్యోతిష్య విజ్ఞానవి శారద, శైవశాక్తేయ హోమ క్రతుబ్రహ్మ, సిద్ధాంతిగారు. ఇప్పుడు అది సాధ్యపడదు. అయినప్పటికీ వారి వారసురాలు శ్రీమతి ములుగు శివజ్యోతిగారు వారి పరంపరను కొనసాగిస్తున్నారు. ఆధ్యాత్మిక రంగంలో జ్యోతిష్యం పేరుతో మోసాలు, అకృత్యాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రజలు కొద్దిమంది దొంగ జ్యోతిష్కుల వల్ల, దొంగ స్వామీజీల వల్ల నష్టపోతున్నారు. అందువల్లనే ములుగు సిద్ధాంతి గారి ఆశీస్సులతో వారి కుమార్తెకు మీ జాతకం చూపించడం మంచిదని మీకు ఈ విన్నపము చేస్తున్నాము.**

**ఇట్లు :- యం.ఎన్.యమ్ ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ సొసైటీ, శ్రీశైలం**



# సర్వదేవతా ప్రార్థన

## శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం ।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభుజం ॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ॥

## శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్

1) కమలాకుచచూచుక కుంకుమతో
నియతారుణితాతుల నీలతనో ।
కమలాయతలోచన లోకపతే
విజయీభవ వేంకటశైలపతే ॥

2) సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిలదైవత మౌళిమణే ।
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృషశైలపతే ॥

3) అతివేలతయా తవ దుర్విషహై
రనువేలకృతై రపరాధశతైః।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే ॥

4) అధివేంకటశైల ముదారమతే
జనతాభిమతాధికదాన రతాత్ ।
పరదేవతయా గదితా న్నిగమైః
కమలాదయితాన్నపరం కలయే ॥

5) కలవేణురవావశగోపవధూ
శతకోటి వృతాత్స్మర కోటి సమాత్ ।
ప్రతివల్లవికాభిమతాత్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే ॥

6) అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే ।
రఘునాయక రామరమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే ॥

7) అవనీతనయా కమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహమ్ ।
రజనీచర రాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ॥

8) సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుఖాయమ మోఘశరమ్।
అపహాయ రఘూద్వహమన్యమహం
న కథంచన కంచన జాతు భజే ॥

9) వినా వేంకటేశం న నాథో న నాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి ।
హరే ! వేంకటేశ ! ప్రసీద ప్రసీద !
ప్రియం వేంకటేశ ! ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥

10) అహం దూరతస్తే పదాంభోజయుగ్మ
ప్రణామేచ్ఛయాంఽఽగత్య సేవాం కరోమి।
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో ! వేంకటేశ ।

11) అజ్ఞానినా మయా దోషా
నశేషాన్విహితాన్ హరే !
క్షమస్వ త్వం క్షమస్వ త్వం –
శేషశైల శిఖామణే ॥

తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## శ్రీ సుబ్రహ్మణ్య కరావలంబాష్టకం



హే స్వామినాథ కరుణాకర దీనబంధో ।
శ్రీ పార్వతీశ ముఖపంకజ పద్మబంధో ।
శ్రీశాది దేవగణ పూజిత పాదపద్మ ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

దేవాది దేవసుత దేవగణాధినాథ ।
దేవేంద్ర వంద్య మృదుపంకజ మంజుపాద ।
దేవర్షి నారద మునీంద్ర సుగీత కీర్తే ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

నిత్యాన్నదాన నిరతాఖిల రోగ హారిన్ ।
భాగ్యప్రదాన పరిపూరిత భక్తకామ ।
శ్రుత్యాగమ ప్రణవ వాచ్య నిజస్వరూప ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్॥

క్రౌంచాసురేంద్ర పరిఖండన శక్తి శూల ।
పాశాది శస్త్ర వరమండిత దివ్య పాణే ।
శ్రీ కుండలీశ ధరతుండ శిఖీంద్రవాహ ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

దేవాధిదేవ రథమండల మధ్య వేద్య ।
దేవేంద్ర పీఠనగరం ధృఢ చాపహస్తం ।
శూరం నిహత్య సురకోటిభి రీడ్యమానం ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

హారాదిరత్న మణియుక్త కిరీట హార ।
కేయూర కుండల లసత్కవచాభిరామ ।
హేవీర తారక జయామరబృంద వంద్య ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

పంచాక్షరాది మమ మంత్రిత గాంగతోయైః
పంచామృతైః ప్రముదితేంద్ర ముఖై-ర్మునీంద్రైః ।
పట్టాభిషిక్త హరియుక్త వరాసనాథ
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్॥

శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా ।
కామాదిరోగ కలుషీకృత దుష్ట చిత్తం ।
సిక్త్వాతు మా మమ కళాధర కాంతికాంత్యా ।
వల్లీశనాథ మమ దేహి కరావలంబమ్ ॥

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠంతి ద్విజోత్తమాః ।
తే సర్వే ముక్తి మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః ॥
సుబ్రహ్మణ్యాష్టక మిదం ప్రాత రుత్థాయ యః పఠేత్ ।
కోటిజన్మకృతం పాపం తత్ క్షణా దేవ నశ్యతి ॥

## ఋణ విమోచక అంగారక స్తోత్రమ్

సర్ప ఉంగరాన్ని ధరించి-నాగసింధూరంతో పూజిస్తే మంచిది.

**ధ్యానం :** రక్తమాల్యాంబర ధరం-శూల శక్తి గదాధరః-చతుర్భుజో మేషగతో-వరదశ్చ ధరాసుతః-మంగళో భూమిపుత్రశ్చ-ఋణహర్తా ధనప్రదః-స్థిరాసనో మహాకాయః-సర్వకామ ఫలప్రద-లోహితో లోహితాక్షశ్చ-సామగానం కృపాకరః-ధరాత్మజః కుజో భౌమో-భూమిదో భూమి నందనః-అంగారకోయమశ్చైవ-సర్వరోగాపహారకః-హృష్టేః కర్తాచ హర్తాచ-సర్వ దేవైశ్చ పూజిత-ఏతాని కుజనామాని-నిత్యం యః ప్రయతః పఠేత్-ఋణం న జాయతే తస్య ధనం ప్రాప్నోత్యసంశయః - అంగారక ! మహీపుత్ర ! భగవన్ ! భక్తవత్సల ! నమోస్తు తే మమాశేష ఋణమాశు వినాశయ-రక్తగంధైశ్చ పుష్పైశ్చ-ధూపదీపైర్గుడోదనైః-మంగళం పూజయి త్వాతు- మంగళాఽహని సర్వదా-ఏకవింశతి నామాని-పఠిత్వాతు తదంతికే-ఋణరేఖాః ప్రకర్తవ్యా- అంగారేణ తదగ్రతః-తాశ్చ ప్రమార్జయే త్పశ్చాత్-వామపాదేన సంస్పృశన్- మూల మన్త్ర - అంగారక! మహీపుత్ర ! భగవన్ ! భక్తవత్సల - నమోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ - ఏవం కృతే న సందేహం-ఋణం హిత్వా ధనంలభవేత్ - మహతీం శ్రియ మాప్నోతి ! హ్యపరో ధనదో యువా-అర్ఘ్యం - అంగారక ! మహీపుత్ర ! భగవన్ ! భక్తివత్సల! మనోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ-భూమిపుత్ర ! మహాతేజ ! సహదోద్భవ పినాకిన- ఋణార్త స్త్వాం ప్రసన్నోస్మి - గృహాణార్ఘ్యం నమోస్తు తే - ఇతి అంగారక స్తోత్రమ్.


సంపూర్ణమ్

కృత్తిక నక్షత్రం ఉన్న రోజున ప్రారంభించుట మంచిది. కృత్తిక మంగళవారం, కృత్తిక సోమవారం ప్రారంభించుట మరింత మంచిది.
ఈ రోజులలో రుద్రాభిషేకం విశేష ఫలితం.



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

# శ్రీ సరస్వతీ స్తోత్రం



యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితా ।
యా వీణా వరదండ మండితకరా యాశ్వేతపద్మాసనా ।
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైస్సదా పూజితా ।
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణినిభై రక్షమాలాన్దధానా ।
హస్తేనైకేన పద్మం సితమపి చ శుకం పుస్తకం చాపరేణ ।
భాసా కుందేందు శంఖస్ఫటిక మణి నిభా భాసమానా సమానా ।
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా ॥

సురాసురైస్సేవిత పాదపంకజా కరే విరాజత్కమనీయ పుస్తకా ।
విరించి పత్నీ కమలాసన స్థితా సరస్వతీ నృత్యతు వాచిమేసదా ॥
సరస్వతీ సరసిజ కేసర ప్రభా తపస్వినీ సితకమలాసన ప్రియా ।
ఘనస్తనీ కమల విలోల లోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ ॥

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥
సరస్వతీ నమస్తుభ్యం సర్వదేవి నమో నమః ।
శాంతిరూపే శశిధరే సర్వయోగే నమో నమః ॥

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః ।
విద్యాధరే విశాలాక్షి శుద్ధజ్ఞానే నమో నమః ॥
శుద్ధస్ఫటిక రూపాయై సూక్ష్మరూపే నమో నమః ।
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వ సిద్ధ్యై నమో నమః ॥

ముక్తాలంకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః ।
మూలమంత్ర స్వరూపాయై మూలశక్త్యై నమో నమః ॥
మనోన్మని మహాభోగే వాగీశ్వరీ నమో నమః ।
వాగ్మ్యై వరద హస్తాయై వరదాయై నమో నమః ॥
వేదాయై వేదరూపాయై వేదాంతాయై నమో నమః ।
గుణదోష వివర్జిన్యై గుణదీప్త్యై నమో నమః ॥

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః ।
సంపన్నాయై కుమార్యైచ సర్వజ్ఞేతే నమో నమః ॥

యోగానార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః ।
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః ॥
అర్ధచంద్ర జటాధారి చంద్రబింబే నమో నమః ।
చంద్రాదిత్య జటాధారి చంద్రబింబే నమో నమః ॥

అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః ।
అణిమాద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః ॥
జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః ।
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః ॥

పద్మదా పద్మవంశా చ పద్మరూపే నమో నమః ।
పరమేష్ఠ్యై పరమూర్త్యై నమస్తే పాప నాశినీ ॥
మహాదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః ।
బ్రహ్మ విష్ణు శివాయై చ బ్రహ్మ నార్యై నమో నమః ॥

కమలాకర పుష్పా చ కామరూపే నమో నమః ।
కపాలి కర్మదీప్తాయై కర్మదాయై నమో నమః ॥
సాయంప్రాతః పఠేన్నిత్యం షాణ్మాసాత్సిద్ధిరుచ్యతే ।
చోరవ్యాఘ్ర భయం నాస్తి పఠతాం శృణ్వతామపి ॥

ఇత్థం సరస్వతీ స్తోత్ర మగస్త్యముని వాచకమ్ ।
సర్వసిద్ధి కరం నృణాం సర్వపాప ప్రణాశనమ్ ॥

## శ్రీ సరస్వతీదేవి ప్రార్థన

శ్లో॥ **సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ**
**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా।**
**పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ**
**నిత్యం పద్మాలయాం దేవీ సామాంపాతు**
**సరస్వతీ భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహా॥**

# నవగ్రహ స్తోత్రములు

**అందరూ పఠించదగినది - మంచి జరుగుతుంది.**
**ప్రయత్నించండి. సంఖ్యను శక్తి మేరకు నిర్ణయించుకోండి.**

**నవగ్రహములు** శ్లో॥ ఆదిత్యాయ చ సోమాయ, మంగళాయ, బుధాయ చ ।
గురు, శుక్ర, శనిభ్యశ్చ, రాహవే కేతవే నమః ॥

**శ్రీ సూర్యగ్రహము** శ్లో॥ జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిం।
తమో౾రిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥

**శ్రీ చంద్రగ్రహము** శ్లో॥ దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవం ।
నమామి శశినం సోమం । శంభో ర్మకుట భూషణమ్ ॥

**శ్రీ అంగారకగ్రహము** శ్లో॥ ధరణీ గర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం ।
కుమారం శక్తి హస్తం । తం మంగళం ప్రణమామ్యహమ్ ॥

**శ్రీ బుధగ్రహము** శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం । రూపేణా ప్రతిమం బుధం ।
సౌమ్యం సౌమ్య గుణోపేతం । తం బుధం ప్రణమామ్యహమ్ ॥

**శ్రీ గురుగ్రహము** శ్లో॥ దేవానాంచ ఋషీణాంచ । గురుం కాంచన సన్నిభం ।
బుద్ధిమంతం త్రిలోకేశం । తం నమామి బృహస్పతిమ్ ॥

**శ్రీ శుక్రగ్రహము** శ్లో॥ హిమకుంద మృణాలాభం । దైత్యానాం పరమం గురుం ।
సర్వశాస్త్ర ప్రవక్తారం । భార్గవం ప్రణమామ్యహమ్ ॥

**శ్రీ శనిగ్రహము** శ్లో॥ నీలాంజన సమాభాసం । రవి పుత్రం యమాగ్రజం।
ఛాయామార్తాండ సంభూతం । తం నమామి శనైశ్చరమ్॥

**శ్రీ రాహుగ్రహము** శ్లో॥ అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్దనం।
సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహమ్॥

**శ్రీ కేతుగ్రహము** శ్లో॥ ఫలాశ పుష్ప సంకాశం । తారకా గ్రహమస్తకం।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహమ్॥


నదులన్నీ సముద్రాన్ని చేరినట్లు సత్యవ్రతుని అష్టలక్ష్ములు చేరుతాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శ్రీ శంకర భగవత్ పాదులు రచించిన

# కనకధారా స్తోత్రమ్

సిద్ధగంధము ధరించి ఈ స్తోత్రము పఠించండి.



**వందే వందారు మందారం** ఇందిరానంద కందలం ।
అమందానంద సందోహం బంధురం సింధురాననమ్ ॥

అంగం హరేః పులక భూషణ మాశ్రయంతీం ।
భృంగాంగనేవా ముకుళాభరణం తమాలం ।
అంగీకృతాఖిల విభూతి రపాంగలీలా ।
మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః ॥

ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః ।
ప్రేమత్రపా ప్రణిహితాని గతా గతాని ।
మాలాదృశోరు మధుకరీవ మహోత్పలేయా ।
సామే శ్రియం దిశతు సాగర సంభవాయాః ॥

విశ్వామరేంద్ర పద విభ్రమ దాన దక్షా ।
మానంద హేతురధికం మురవిద్విషోపి ।
ఈషన్నిషీదతు మయి క్షణ వీక్షణార్థం ।
ఇందీవరోదర సహోదర మిందిరాయాః ॥

ఆమీలితాక్షా మధిగమ్య ముదా ముకుందం ।
ఆనంద కంద మనిమేష మనంగ తంత్రం ।
ఆకేకర స్తిత కనీనికపక్ష్మ నేత్రం ।
భూత్యై భవేన్మమ భుజంగ శయాంగనాయాః ॥

కాలాంబుదాలీ లలితోరసి కైటభారేః ।
ధారాద్ధరే స్ఫురతి యా దటి దంగనేవా ।
మాతు స్సమస్త జగతాం మహనీయ మూర్తిం ।
భద్రాణి మే దిశతు భార్గవ నందనాయాః ॥

బాహ్వంతరే మధుజితః శ్రిత కౌస్తుభే యా ।
హారావళీవ హరినీల మయీభాతి ।
కామప్రదా భగవతోపి కటాక్ష మాలా ।
కల్యాణమావహతు మే కమలాలయాయాః ॥

ప్రాప్తం పదః ప్రథమతఃఖలు యత్ప్రభావాత్।
మాంగళ్య భాజి మధు మాథిని మన్మథేన ।
మయ్యాపదేత్త ఇహమందర మీక్షణార్థం ।
మందాలసంచ మకరాలయ కన్యకాయాః ॥

దద్యాద్దయాను పవనో ద్రవిణాంబుధారా ।
మస్మిన్న కించ నవిహంగ శిశౌ విషణ్ణేః ।
దుష్కర్మ ఘర్మ మపనీయ చిరాయదూరం ।
నారాయణప్రణయిని నయనాంబు వాహః ॥

ఇష్టా విశిష్ట మతయోపి యయాదయార్ద్ర।
దృష్ట్యా త్రివిష్టప పదం సులభం లభంతే ।
దృష్టిః ప్రవృష్ట కమలోదర దీప్తి రిష్టాం ।
పుష్టిం కృషీష్టా మమ పుష్కర విష్టరాయాః ॥

గీర్దేవతేతి గరుడధ్వజ సుందరేతి ।
శాకంభ రీతి శశిశేఖర వల్ల భేతి ।
సృష్టిస్థితి ప్రళయకేలిషు సంస్థితాయై ।
తస్యై నమస్త్రిభువనైక గురో స్తరుణ్యైః ॥

శృత్యై నమోస్తు శుభకర్మ ఫలప్రసూత్యై ।
రత్యై నమోస్తు రమణీయ గుణార్ణవాయై ।
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై ।
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై ॥

నమోస్తు నాళీక నిభాననాయై ।
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై ।
నమోస్తు సోమామృత సోదరాయై ।
నమోస్తు నారాయణ వల్లభాయై ॥

నమోస్తు హేమాంబుజ పీఠికాయై ।
నమోస్తు భూమండల నాయికాయై ।
నమోస్తు దేవాది దయాపరాయై ।
నమోస్తు శార్ఙ్గా యుధ వల్లభాయై ॥

నమోస్తు దేవ్యై భృగునందనాయై ।
నమోస్తు విష్ణోరురసి స్థితాయై ।
నమోస్తు లక్ష్మై కమలాలయాయై ।
నమోస్తు దామోదర వల్లభాయై ॥

నమోస్తు కాంత్యై కమలేక్షణాయై ।
నమోస్తు భూత్యై భువన ప్రసూత్యై ।
నమోస్తు దేవాదిభిరర్చితాయై ।
నమోస్తు నందాత్మజ వల్లభాయై ॥

సంపత్కరాణి సకలేంద్రియ నందనాని ।
సామ్రాజ్య దాన విభవాని సరోరుహాక్షీ ।
తద్వందనాని దురితా హరణోద్యతాని ।
మామేవ మాతరనిశం కలయంతు మాత్రే ॥

యత్కటాక్ష సముపాసనా విధిః ।
సేవకస్య సకలార్థ సంపదః ।
సంతనోతి వచనాంగ మానసై ।
త్వాం మురారి హృదయేశ్వరీం భజే ॥

సరసిజ నయనే సరోజహస్తే ।
ధవళతరాంశుక గంధమాల్య శోభే ।
భగవతి హరివల్లభే మనోజ్ఞే ।
త్రిభువన భూతికరి ప్రసీద మహ్యం ॥

దిగ్హస్తిభిః కనకకుంభ ముఖావసృష్టా ।
స్వర్వాహినీ విమల చారు జలప్లుతాంగీం ।
ప్రాతర్నమామి జగతాం జననీ మశేష ।
లోకాధినాథ గృహిణీ మమృతాబ్ధి పుత్రీం ॥

కమలే కమలాక్ష వల్లభేత్వం ।
కరుణాపూర తరంగి–తై రపాంగైః ।
అవలోకయ మామకించనానాం ।
ప్రథమం పాత్రామకృతిమం దయాయాః ॥

స్తువంతియే స్తుతిభిరమూభిరన్వహం ।
త్రయీ మయీం త్రిభువన మాతరం రమాం।
గుణాధికా గురుతరభాగ్యభాగినో ।
భవంతి తే భువి బుధభావితాశయాః ॥

సువర్ణధారాస్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మితం।
త్రిసంధ్యం యఃపఠేన్నిత్యం స కుబేర సమోభవేత్ ॥

శ్రీ శంకర భగవత్పాదవిరచితం కనకధారాస్తోత్రం సంపూర్ణమ్.

**ఈ కనకధారా స్తోత్రము ఇంట్లో ఉంటే మంచిది. చదివితే మరింత మేలు**

ఇది ఆదిశంకరులు పఠించి లోకానికి తెలియజేసిన కనకధారాస్తోత్రము. ఆదిశంకరులంతటి మహానుభావుడు లక్ష్మీదేవిని స్తోత్రం చేస్తే, అంతటి మహానుభావుడు ఏమి కోరుకోనున్నాడో? ఆ కోరికలు నెరవేర్చడం తనవల్లకాదేమోనన్న శంకతో మహాలక్ష్మి ముక్కోటి దేవతలతో సహా తరలివచ్చిందట ఎందుకైనా మంచిదని.

**ధనమును ఆర్జించుట ఎంత కష్టమో పరిరక్షించుకొనుట అంతకంటే కష్టమని అనుభవజ్ఞుల మాట.**

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## సంకటహర గణపతి స్తోత్రం

ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకం ।
భక్తావాసం స్మరేన్నిత్యం ఆయుష్కా కామార్థ సిద్ధయే ॥
ప్రథమం వక్రతుండం చ ఏక దంతం ద్వితీయకం ।
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకం ॥
లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజం చ  ధూమ్రవర్ణం తథాష్టకం ॥
నవమం బాలచంద్రం చ దశమంతు వినాయకం ।
ఏకాదశం గణపతిం ద్వాదశంతు గజాననమ్ ॥
ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః ।
నచవిఘ్నభయం తస్య సర్వసిద్ధికరం ప్రభో ॥
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనం ।
పుత్రార్థీ లభతే పుత్రాన్ మోక్షార్థీ లభతే గతిమ్ ॥
జపేత్ గణపతిస్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్ ।
సంవత్సరేణ సిద్ధించ లభతే నాత్ర సంశయః ॥
అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వాయః సమర్పయేత్ ।
తస్యవిద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః ॥

అమృత యోగ సంకల్పంతో వినాయక పూజ చేయండి. పోటీ పరీక్షలలో విజయం తథ్యమని గ్రహించండి.


సన్యాసయోగాలు 4 విధాలు. దొంగ సన్యాసయోగములు 64 రకాలు.

మేషంలో రాహుగ్రహ సంచారం మూలికలపై ప్రభుత్వ అజమాయిషికి సంకేతం.

## శ్రీ వీరభద్రస్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతారం – హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిరభస జ్వాలమాలావృతాంగమ్ ॥
భద్రకాళీ ప్రియాయ శ్రీ వీరభద్రం నమామి ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర


### వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి



**ఓం** సత్యాత్మనేన్నమః
ఓం శివభక్తరంజితాయ నమః
ఓం సర్వాభీష్టఫలప్రదాయనమః
ఓం శీఘ్ర ప్రతిస్పందన గణయుక్తాయ నమః
ఓం భవబంధ హరాయ నమః
ఓం సద్భక్త శరణాయ నమః
ఓం శాంభవ విభవాయ నమః
ఓం యోగనాయకాయ నమః
ఓం భోగదాయకాయ నమః
ఓం కరాళ హస్తాయ నమః
ఓం కార్తికేయానుజాయ నమః
ఓం శంభు పుత్రాయ నమః
ఓం రుద్రాంశ సంభూతాయ నమః
ఓం పరమేశ్వర జటాధరోద్భవాయ నమః
ఓం మహేశ్వర ప్రియాయ నమః
ఓం మహాకాళీవృతాయ నమః
ఓం మహామణిగణాలంకృతాయ నమః
ఓం దుష్ట సంహారిణే నమః
ఓం మహాధీరాయ నమః
ఓం దైత్యాంతకాయ నమః
ఓం పట్టిసాయుధాయ నమః
ఓం శూలకరాలంకృతాయ నమః
ఓం మహావీర ఖడ్గధారిణే నమః
ఓం శివద్వేష భంజనాయ నమః
ఓం సర్వలోకైక వీరాయ నమః
ఓం సంపూర్ణ కామాయ నమః
ఓం నిష్కామాయ నమః
ఓం సుదర్శనాయ నమః
ఓం అచలాయ నమః
ఓం చరాచరాయ నమః
ఓం జటినే నమః
ఓం ఢంఢంఢం ఢమరుధ్వని ఘోషితాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం దక్షయజ్ఞ ధ్వంసకాయ నమః
ఓం నిరీశ్వర యాగ భంగాయ నమః
ఓం భద్రకాళీశ్వరాయ నమః
ఓం వరదాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం ఘోరాయ నమః
ఓం అఘోరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం భవోద్భవాయ నమః
ఓం జ్యేష్ఠాయ నమః
ఓం శ్రేష్ఠాయ నమః
ఓం భూతప్రేతాధినాథాయ నమః
ఓం వీర రసాయ నమః
ఓం భీమబలాయ నమః
ఓం ధక్షాధ్వరహరాయ నమః
ఓం వీర శిఖామణినే నమః

ఆత్మబుద్ధి సుఖమును – పరబుద్ధి చేటును కలిగిస్తాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro



ఓం మహాబలాయ నమః
ఓం విజయాయ నమః
ఓం కాలజ్ఞాన పురుషాయ నమః
ఓం పిశాచగ్రహపీడా పరిహారాయ నమః
ఓం క్షుద్రపీడా పరిహారాయ నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం తక్షణ ఫలిత ప్రసాదితాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
ఓం భూతనాథాయ నమః
ఓం రక్తవర్ణనేత్రాయ నమః
ఓం భక్తసులభాయ నమః
ఓం ఫాలాక్షప్రియాయ నమః
ఓం మహా భీషణాయ నమః
ఓం ఆగ్రహానుగ్రహ సంపన్నాయ నమః
ఓం దధీచి వర ప్రదాయ నమః
ఓం వ్యోమగాయ నమః
ఓం భద్రకాళీప్రియాయ నమః
ఓం పరమ కృపాజలనిధే నమః

ఓం శిష్టరక్షకాయ నమః
ఓం దుష్టశిక్షణాయ నమః
ఓం భద్రకృతే నమః
ఓం భారహృతే నమః
ఓం పశుపతయే నమః
ఓం శత్రుకృత అపచార నిర్మూలనే నమః
ఓం భద్రకాళేశ్వరాయ నమః
ఓం భుక్తి ముక్తి ప్రదాయినే నమః
ఓం కామఫల ప్రదాత్రే నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం అభయ ప్రదాయ నమః
ఓం శరభాయ నమః
ఓం దశ్శరభాయ నమః
ఓం అద్భుతతాండవాయ నమః
ఓం సర్వదోష నివృత్తయే నమః
ఓం మహాతేజాయ నమః
ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
ఓం భాను వరప్రదాయ నమః
ఓం ఊర్ధ్వకేశాయ నమః

ఓం రుద్రావతారాయ నమః
ఓం విశ్వనాథయే నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం అకాల మృత్యు సంహర్త్రే నమః
ఓం కాల మృత్యు భయంకరాయ నమః
ఓం సకలాగమ శోభితాయ నమః
ఓం యజ్ఞ పురుషాయ నమః
ఓం దీర్ఘ ఆయురారోగ్యప్రదాయకాయ నమః
ఓం సౌభాగ్యదాయకాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం భద్రకాళీ మనోహరాయ నమః
ఓం సభాశిఖామణియే నమః
ఓం కుమారాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః
ఓం పరమాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం రవ్యాది గ్రహపీడానివృత్తాయ నమః
ఓం సకల సౌఖ్యకరాయ నమః
ఓం సాధ్యాసాధ్యసమర్థాయ నమః
ఓం సకలాభీష్ట ప్రదాయ నమః

**శరభ శరభ దశ్శరభశ్శరభ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామినే నమః**

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష వీరభద్రా రక్ష రక్ష భద్రకాళీ
శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి
సంపూర్ణం అని చెప్పి ఎర్రని అక్షింతలు స్వామికి సమర్పించి
వాటిని శిరస్సున ధరించవలెను.
అనేన మయాకృతేన వీరభద్ర స్వామి పూజాఫలం పరమేశ్వరార్పణం–అని అక్షింతలు చేతిలోకి తీసుకొని చిన్న ఉద్ధరిణతో
నీళ్ళను చేతిలో పోసి – స్వామివారి పటం వద్ద సమర్పించవలెను.
ఇది నిష్ఠతో, దీక్షతో నిర్వహించాలి. పొరపాట్లు దొర్లరాదు.

## శ్రీ వీరభద్రస్వామి చరిత్ర

శ్రీ వీరభద్రస్వామి సతీమణి భద్రకాళి మహోగ్ర స్వరూపానికి సంపూర్ణ రూపమే వీరభద్రుడు. ఈయన ఆయుధం పేరు పట్టెశం. వేయి చేతులు కలిగి అనేక ఆయుధములు శస్త్రాస్త్రములు ధరించిన సంపూర్ణ రుద్ర స్వరూపుడు. సమస్తములైన భూత, ప్రేత, పిశాచ గణాలు, శాకినీ, ఢాకినీ, కామినీ వంటి ప్రమథగణ పిశాచాలు – ఈయన అధీనము – రుద్రగణాలు ఈయనను సేవిస్తాయి. విపత్కర సమయంలో – దిక్కు తోచని పరిస్థితిలో భక్తులను ఆదుకొనే పరమభోళామూర్తి. సమస్త క్షుద్ర గణాలకు–వీరభద్రుడంటే పరమ భయం–స్వామిని తలంచిన వారికి, సేవించిన వారికి పిశాచ బాధలు–సర్వదోషాలు, క్షుద్ర శక్తులు దరిజేరవు. పిశాచ గణాలకు అధిపతి అంటే వాటిని ప్రోత్సహించే వాడని అర్థం కాదు. అమంగళమైన శక్తులన్నింటికి వీరభద్రుడంటే మిక్కిలి భీతి అని గ్రహించండి.

అందరి కోరికలు తీర్చేవాడు పరమేశ్వరుడైతే ఆయన ఆదేశాన్ని అనుసరించి–దక్షుని యజ్ఞాన్ని సర్వనాశనం చేసి–శివునికే మానసిక ఉపశమనాన్ని కలుగజేసిన మహత్తర–పరాక్రమవంతుడు శివ మానస పుత్రుడు శ్రీ వీరభద్రుడు.

శివద్రోహి అయిన దక్షుడు పరమేశ్వరుని అవమానించడానికి భృగుమహర్షి సారథ్యంలో చేసిన నిష్ఫల కార్యమే దక్షయజ్ఞము. తన తండ్రి దక్షుడు తలపెట్టిన యాగాన్ని గురించి తెలుసుకున్న సతీదేవి–తండ్రితో చెప్పి ఇట్టి యాగాన్ని నిర్వహించకుండా నచ్చ జెప్పాలని దక్షుని యాగశాలకు వేంచేసింది శంకరపత్ని సతీదేవి. సతీదేవి ప్రయత్నాలు ఫలించలేదు. దక్షుని బుద్ధి మారలేదు. కైలాసం వీడి–నన్ను విడిచి–దక్షుని యజ్ఞ వాటికకు వెళ్ళవద్దని–పరమేశ్వరుడు ముందుగానే తన అర్ధాంగి అయిన సతీదేవికి చెప్పడం జరిగింది. తన తండ్రి శివద్వేష బుద్ధిని మార్చి నిరీశ్వర యాగాన్ని మాన్పించే



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

అవకాశం కల్పించమని అందులకు దక్షుని ఇంటికి (తన పుట్టింటికి) వెళ్ళేందుకు అనుమతి ప్రసాదించమని పరమేశ్వరుని వేడుకున్నది జగన్మాత సతీదేవి. త్రికాలవేత్త పరమేశ్వరుడు జరిగినది, జరుగుతున్నది, జరగబోతున్నది సర్వం ఆయనకు తెలుసు. ఎంతగా జెప్పినా-మంకుపట్టు వీడని సతీదేవికి "వెళ్ల"డానికి అనుమతించాడు.

సతీదేవి వెంట "వెళ్ళి రావల్సిందిగా" నందికి, భృంగికి అనుమతినిచ్చాడు. పరమేశ్వరుడు-ఏకాగ్ర ధ్యానంలో నిమగ్నమయ్యాడు. కైలాస పర్వత ప్రాంతం అంతటా ప్రళయం ముందరి ప్రశాంతత ఆవరించింది.

దక్షయజ్ఞవాటికలో ప్రవేశించిన సతీదేవికి అవమాన పరంపర ఎదురైనది. దధీచి మహర్షి మాట పెడచెవిన బెట్టినట్లుగానే-సతీదేవి మాట కూడా వినలేదు దక్షుడు. పిలవని చోటుకు వెళ్ళిన ఇంద్రునికైనా అవమానం తప్పదు గదా ! సతీదేవి విషయంలోను అదే జరిగింది. దక్షుని శివద్వేషాన్ని-శివదూషణను విని, చూసి మిక్కిలి రోదించి మనస్సు బాధాతప్త హృదయంలో జ్వలితం కాగా తీవ్ర వేదనతో, ఎడమ కాలి బొటన వేలును భూమిపై రాసి యోగాగ్నిని సృష్టించుకొని ఆత్మార్పణ గావించింది సతీదేవి. ఆ దృశ్యం చూసిన దేవతా గణాలు, ఋషులు, మహర్షులు, పౌరాణికులు స్థాణువులైనారు. చేతన భూతనములు స్తంభించెను. భూమ్యాకాశములు ఏకమగునట్లు శివ గణములు రోదించినవి. అగ్నిపర్వతములు బ్రద్దలయ్యెను. సముద్రమందు బడబాగ్ని పుట్టినది, పంచభూతములు అదుపు తప్పినవి. రక్తధారలతో మబ్బులు వర్షించెను. సమస్త పశుపక్షి జాలమంతయు హాహాకారములు చేయుచున్నవి. రోదన వేదనలు కైలాసపతి కర్ణములకు సోకె. సతీ వియోగము గ్రహించి, భరించలేని ఆగ్రహంతో పరమేశ్వరుడు జటాజూటం నుండి ఓ జడను లాగి కైలాస పర్వతంపై మోదినాడు. ఆ జడ రెండు పాయలుగా చీలినది. అందు నుండి మొదటగా శ్రీ వీరభద్రస్వామి తదుపరి భూతకోటితో భద్రకాళి ఉద్భవించెను. వెయ్యి మంది సూర్యుల కాంతితో వెలిగిపోతున్నాడు "వీరభద్రుడు". ప్రళయాగ్ని స్వరూపుడై వెయ్యి చేతులతో లెక్కలేనన్ని ఆయుధాలతో, మహోగ్ర రూపంతో, అరుణ వర్ణమైన నేత్రములతో, విశాలమైన చేతులతో మహాపరాక్రమానికి మూలవిరాట్టుగా వెలిగిపోతున్నారు వీరభద్రస్వామి. భద్రకాళీ సమేతుడైన వీరభద్రుడు పరమేశ్వరుని ఎన్నో విధములుగా స్తుతించి-తండ్రీ! మీ ఆజ్ఞ ఏమి? నిర్వర్తించెదను అని పలికిన వీరభద్రుని చూసి పరమేశ్వరుడు - దక్షుని యజ్ఞం వినాశనం చేయమని ఆజ్ఞాపించాడు. ముల్లోకములలో ఎవ్వరూ ఎదురొడ్డి పోరాడలేని అపూర్వశక్తిని ప్రసాదించాడు వీరభద్రస్వామికి. "పట్టెశం" చేతబూనినాడు వీరభద్రుడు. వేయి సింహాలు రథాన్ని లాగుచుండగా ఆ రథాన్ని అధిరోహించారు. భద్రకాళీ సమేతుడైన వీరభద్రస్వామివారు రుద్ర గణాలు, భూత, ప్రేత, పిశాచ గణాలు స్తుతిస్తూ అనుసరించాయి. జయ జయ ధ్వానాలు మిన్ను ముట్టాయి. దక్షయజ్ఞవాటిక స్మశానవాటిక అయింది. దేవతా గణాలకు వీరభద్రుని చేతిలో పరాజయం, పరాభవం ఎదురైనది. రక్తం ఏరులై, నదులై ప్రవహించినది. యజ్ఞాన్ని ప్రోత్సహించిన భృగుమహర్షికి ఘోర పరాజయం, పరాభవం మిగిలినది. దక్షుని తలను మండుతున్న యజ్ఞ గుండంలోకి నరికి పడేశాడు వీరభద్రుడు. సూర్య భగవానుడికీ పరాభవం తప్పలేదు. మహోజ్వల భీకర రూపంతో, పరాక్రమంతో విరాజిల్లుతూ తన ఆయుధ ఘాతంతో కనిపించినవారిని కనిపించి నట్లుగా యమపురికి పంపుతున్నాడు వీరభద్రుడు.

శ్రీ భద్రకాళిమాత కూడా పరాక్రమంలో స్వామికి తీసిపోలేదు. భూత, ప్రేత, పిశాచ గణాలు, రుద్రగణాలు యజ్ఞాన్ని సంపూర్ణ విధ్వంసం చేసాయి. దక్షుడు తలపెట్టిన నిరీశ్వర యాగం విషాదాంతమైనది. తదుపరి ఈశ్వరేచ్ఛను అనుసరించి మిగిలిన చరిత్ర ముగిసింది. దక్షుని మన్నించి పునర్జీవితుని చేశాడు ఈశ్వరుడు. మరణించిన వారిని తిరిగి బ్రతికించాడు.

నిరీశ్వర దక్షయజ్ఞ కారణంగా పరమేశ్వరుని సంకల్పంతో జన్మించిన వీరభద్రుడు-మహోగ్ర స్వరూపుడైన అఖండ మహిమాన్వితుడు. కొలిచే భక్తులకు స్వామి ప్రసాదించే వరాలు, లీలలు, అనేకం సర్వసాధారణం. భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయాలు ఎన్నో వున్నాయి. (స్వయంభువములు, ప్రతిష్ఠితములు)

ప్రసిద్ధి చెంది ప్రఖ్యాతి వహించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయాల్లో ప్రముఖమైనది **కురవి.** పడమట ముఖ మంటపం గలిగిన ఈ వీరభద్రస్వామి దేవాలయం చాలా పురాతనమైనది. స్వామి మహిమలు అనంతములై వెలిసిన దేవాలయం ఇది. కురవి దేవాలయంలో నిద్ర చేయడం, తడి బట్టలతో స్వామి దేవాలయ ప్రదక్షిణ చేయడం భక్తులకు ఆనవాయితీ, ఆచారం. వరంగల్ జిల్లా కురవి మండలంలోని కురవి గ్రామంలో ఈ దేవాలయం గలదు. స్వామివారి గుడి ప్రక్కన భద్రకాళీ దేవాలయం ఉంది. జీవితంలో ఓ సారైనా కురవి వీరభద్రుడిని దర్శించాలని ఉబలాటపడేవారు. శాశ్వత భక్తులుగా మారిపోవడం చాలా సాధారణమైన విషయం. మహిమలు, భగవత్ సంబంధమైన అనుభూతులు ఎవరి మనసుకి వారికే పరిమితం కావాలి. స్వామిని దర్శించి కటాక్షాన్ని పొందండి.

మహిమలు గురించి ఎంత ఎక్కువగా వ్రాసినా వాస్తవంలో అంతకంటే ఎక్కువ మంచి జరుగుతున్నది. క్రమపద్ధతి ప్రకారం-స్వామిని సేవించి-ధన్యులగుదురు గాక.

*శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి*

*అనుగ్రహ ప్రాప్తిరస్తు*

*క్షేత్ర సందర్శన ఫలా ప్రాప్తిరస్తు-శివ సంకల్పమస్తు.*



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

# మహామృత్యుంజయ మంత్రము

ఓం త్ర్యంబకం యజామహే సుగన్ధిం పుష్టివర్ధనం
ఉర్వారుకమివబన్ధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్ ॥
(ఉపదేశం తీసుకుని పఠించండి.)

## మహా మృత్యుంజయ స్తోత్రమ్

ఓం అస్య శ్రీ మహామృత్యుంజయ స్తోత్రమహామంత్రస్య
శ్రీ మార్కండేయ ఋషిః, అనుష్టుప్ ఛందః
శ్రీ మృత్యుంజయో దేవతా, గౌరీ శక్తిః
మమ సర్వారిష్ట సమస్త మృత్యుశాంత్యర్థే జపే వినియోగః ॥

## ధ్యానమ్

చంద్రార్కాగ్ని విలోచనం స్మితముఖం - పద్మద్వయాంతః స్థితం।
ముద్రాపాశమృగాక్షస్రక్ర్వవిలస - త్పాణిం హిమాంశుప్రభమ్।
కోటీందుప్రభల వత్సుధాప్లుతతనుం - హారాదిభూషోజ్జ్వలమ్।
కాంతం విశ్వవిమోహనం పశుపతిం-మృత్యుంజయం భావయే. 1
ఓం రుద్రం పశుపతిం స్థాణుం - నీలకంఠ ముమాపతిమ్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 2
కాలకంఠం కలామూర్తిం - కాలాగ్నిం కాలనాశనమ్,
నీలకంఠం విరూపాక్షం - నిర్మలం నిలయప్రభుమ్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 3
వామదేవం మహాదేవం - లోకనాథం జగద్గురుం,
దేవదేవం జగన్నాథం - దేవేశం వృషభధ్వజమ్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 4
గంగాధరం మహాదేవం - సర్పాభరణ భూషితమ్,
అనాథపరమానందం - కైవల్యపదగామినం,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 5
స్వర్గాపవర్గ దాతారం - సృష్టిస్థితి వినాశనమ్,
ఉత్పత్తిస్థితిసంహార - కర్తారం గురు మీశ్వరమ్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 6
మార్కండేయకృతం స్తోత్రం - యః పఠే చ్ఛివసంనిధౌ,
తస్య మృత్యుభయం నాస్తి - నాగ్నిచోరభయం క్వచిత్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 7
శతావర్తం ప్రవర్తవ్యం - సంకటే కష్టనాశనమ్
శుచిర్భూత్వా పఠేత్ స్తోత్రం - సర్వసిద్ధి ప్రదాయకమ్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 8
మృత్యుంజయ మహాదేవ - త్రాహి మాం శరణాగతం
జన్మమృత్యుజరారోగైః - పీడితం కర్మబంధనైః
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 9
తావత స్త్వద్గత ప్రాణః - త్వచ్చిత్తోऽహం సదామృడ,
ఇతి విజ్ఞాప్య దేవేశం - త్ర్యంబకాఖ్యం మనుం జపేత్,
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 10
నమశ్శివాయ సాంబాయ - హరయే పరమాత్మనే
ప్రణతక్లేశనాశాయ - యోగినాం పతయే నమః
నమామి శిరసా దేవం - కిం నో మృత్యుః కరిష్యతి. 11

ఇతి మృత్యుంజయ స్తోత్రమ్.

# శ్రీ శివ తాండవ స్తుతి

1. జటాటవీగలజ్జలప్రవాహపావితస్థలే ।
గలేవలంబ్యలంబితాంభుజంగతుంగమాలికామ్।
ఢమడ్డమడ్డమడ్డమన్నినాదవడ్డమర్వయం
చకారచండతాండవంతనోతునశ్శివశ్శివమ్

2. జటాకటాహసంభ్రమభ్రమన్నిలింపనిర్ఝరీ
విలోలవీచివల్లరీవిరాజమానమూర్ధని ।
ధగద్ధగద్ధగజ్జ్వలల్లలాటపట్టపావకే
కిశోరచంద్రశేఖరేరతిఃప్రతిక్షణంమమ ॥

3. ధరాధరేంద్రనందనీవిలాసబంధబంధుర
స్ఫురద్దృగంతసంతతిప్రమోదమానమానసే ।
కృపాకటాక్షధోరణీనిరుద్ధదుర్ధరాపది
క్వచిద్దిగంబరేమనోవినోదమేతువస్తుని ॥

4. జటాభుజంగపింగళస్ఫురత్ఫణామణిప్రభా
కదంబకుంకుమద్రవప్రలిప్తదిగ్వధూముఖే ।
మదాంధసింధురస్ఫురత్త్వగుత్తరీయమేదురే
మనోవినోదమద్భుతంబిభర్తుభూతభర్తరి ॥

5. సహస్రలోచనప్రభృత్వశేషలేఖశేఖర
ప్రసూనధూళిధోరణివిధూసరాంఘ్రిపీఠభూః ।
భుజంగరాజమాలయానిబద్ధజాటజూటకః
శ్రియైచిరాయజాయతాంచకోరబంధుశేఖరః ॥

6. లలాటచత్వరజ్వలద్ధనంజయస్ఫులింగ భా
నిపీత పంచసాయకంనమన్నిలింపనాయకం ।
సుధామయూఖలేఖయావిరాజమానశేఖరం
మహాకపాలిసంపదేశిరోజటాలమస్తునః ॥



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

7. కరాలఫాలపట్టికాధగద్ధగద్ధగజ్జ్వల
ద్ధనుంజయాధరీకృతప్రచండపంచసాయకే ।
ధరాధరేంద్రనందినీకుచాగ్రచిత్రపత్రక
ప్రకల్పనైకశిల్పిని త్రిలోచనేమతిర్మమ ॥

8. నవీనమేఘమండలీ నిరుద్ధదుర్ధరస్ఫురత
కుహూనిశీథినీతమః ప్రబంధబంధుకంధరః।
నిలింప నిర్ఝరీ ధరస్త నోతు కృత్తి సింధురః
కళానిధాన బంధుర శ్రియం జగద్ధురంధరః ॥

9. ప్రఫుల్ల నీలపంకజ ప్రపంచకాలిమప్రభా
విలంబికంఠకంధలీరుచిప్రబంధకంధరం।
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదం
గజచ్ఛిదాంధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే।।

10. అగర్వసర్వమంగళాకళాకదంబమంజరీ
రసప్రవాహమాధురీవిజృంభణామధువ్రతమ్।
స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధ కాంతకం తమంత కాంతకం భజే।।

11. జయత్వదభ్రవిభ్రమభ్రమద్భుజంగమఃశ్వస
ద్వినిర్గమత్క్రమస్ఫురత్కరాళఫాలహవ్యవాట్
ధిమిద్ధిమిద్ధిమిధ్వనన్మృదంగతుంగమంగళ
ధ్వనిక్రమప్రవర్తిత ప్రచండతాండవ శ్శివః ॥

12. దృషద్విచిత్రతల్పయోర్భుజంగమౌక్తికస్రజోర్
గరిష్టరత్నలోష్ఠయోః సుహృద్విపక్షపక్షయోః ।
తృష్ణారవిందచక్షుషోః ప్రజామహీమహేంద్రయోః
స్సమం ప్రవర్తయన్మనః కదా సదాశివం భజే।।

13. కదా నిలింపనిర్ఝరీనికుంజకోటరే వసన్
విముక్త దుర్మతిఃసదా శిరఃస్థమంజలిం వహన్ ।
విముక్తలోలలోచనో లలాటఫాలలగ్నకః
శ్శివేతి మంత్రముచ్చర స్సదా సుఖీ భవామ్యహమ్।।

14. ఇమం హి నిత్యమేవముక్తముత్తమోత్తమం స్తవం
పఠన్స్మరన్ బ్రువన్నరో విశుద్ధిమేతిసంతతమ్।
హరే గురౌ సుభక్తిమాశు యాతినాన్యథాగతిం
విమోహనం హి దేహినాం సుశంకరస్య చింతనమ్।।

15. పూజావసాన సమయే దశవక్త్ర గీతం
శంభు పూజనమరం పఠతి ప్రదోషే।
తస్య స్థిరాం రథగజేంద్రతురంగయుక్తాం
లక్ష్మీం సదైవ సుముఖీం ప్రదదాతి శంభుః।।

ఇతి రావణాకృత శివతాండవ స్తోత్రం సంపూర్ణం.

## ప్రామాణిక - విషయాలు

అశ్విని, అనూరాధ, శ్రవణం, పుష్యమి, రేవతి, స్వాతి నక్షత్రములు ప్రయాణానికి, విద్యారంభానికి, ఉద్యోగంలో చేరుటకు ఏకాదశి మినహా పైన చెప్పిన తిథులలో, వివాహ యత్నాలు, పెళ్ళి చూపులు - వివాహాలు చేయవచ్చు. ఏకాదశి మినహా మిగిలిన పై తిథులు గృహారంభానికి, గృహ ప్రవేశానికి, భూమి పూజకు, కొనుగోలుకు మంచివి. నక్షత్రాలు కూడా అనుకూలమైనవి.

ఇవి సాధారణ ప్రామాణిక అంశాలు మాత్రమేనని గ్రహించగలరు.

***

అందమైన పక్షులు ఎన్నో ఉన్నాయి. ఆహారం పెడితే తింటాయి. కాకి మాత్రం ఆకలితో నున్న తోటి కాకులను పిలిచి వాటితో పాటే తింటుంది. అందుకే కాకిని పిలిచి అన్నం (ఆహారం) పెడతారు.

# శ్రీ రుద్ర కవచమ్

**దూర్వాస ఉవాచః**

ప్రణమ్యశిరసాదేవం స్వయంభుం పరమేశ్వరమ్ ।
ఏకం సర్వగతం దేవం సర్వదేవమయం విభుమ్ ॥ 1

రుద్రవర్మ ప్రవక్ష్యామి అంగ ప్రాణస్య రక్షయే ।
అహోరాత్రమయం దేవం రక్షార్థం నిర్మితం పురా ॥ 2

రుద్రో మే చాగ్రతః పాతు పార్శ్వౌ హరస్తథా ।
శిరో మే ఈశ్వరః పాతు లలాటం నీలలోహితః ॥ 3

నేత్రయోస్త్ర్యంబకః పాతు ముఖం పాతు మహేశ్వరః ।
కర్ణయోః పాతుమే శంభుర్నాసికాయాం సదాశివః ॥ 4

వాగీశః పాతుమే జిహ్వా మోష్ఠాపాతంబికాపతిః ।
శ్రీ కంఠః పాతుమే గ్రీవాం బాహూంశ్చైవ పినాకధృత్।। 5

హృదయంమే మహాదేవ ఈశ్వరోవ్యాత్ స్తనాంతరమ్।
నాభిం కటిం చ వక్షశ్చ పాతు సర్వం ఉమాపతిః ॥ 6

బాహుమధ్యాంతరం చైవ సూక్ష్మరూపస్సదాశివః ।
సర్వం రక్షతు సర్వేశో గాత్రాణిచ యథాక్రమమ్ ॥ 7

వజ్రశక్తిధరం చైవ పాశాంకుశధరం తథా ।
గండశూల ధరం నిత్యం రక్షతు త్రిదశేశ్వరః ॥ 8

ప్రస్థానేషు పదే చైవ వృక్షమూలే నదీతటే!
సంధ్యాయాం రాజభవనే విరూపాక్షస్తు పాతుమామ్ ॥ 9

స్త్రీలంతా దేవీ స్వరూపులని పురాణాలు చెబుతున్నాయి.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

శీతోష్ణాదథ కాలేషు తుహిన ద్రుమకంటకే ।
నిర్మాణుష్యే సమేమార్గే త్రాహిమాం వృషభధ్వజ ॥ 10

ఇత్యేత రుద్రకవచం పవిత్రం పాపనాశనమ్ ।
మహాదేవ ప్రసాదేన దూర్వాసోముని కల్పితమ్ ॥ 11

మమాఖ్యాతం సమాసేన నభయం విందతిక్వచిత్ ।
ప్రాపోన్తి పరమారోగ్యం పుణ్యమాయుష్యవర్ధనమ్॥ 12

విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్ ।
కన్యార్థీ లభతే కన్యాం నభయం విందతేక్వచిత్ ॥ 13

అపుత్రో లభతే పుత్రం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్।
త్రాహిత్రాహి మహాదేవ త్రాహిత్రాహి త్రయీమయ॥ 14

త్రాహిమాం పార్వతీనాథ త్రాహిమాం త్రిపురాంతక।
పాశం ఖట్వాంగదివ్యాస్త్రం త్రిశూలం రుద్రమేవచ॥ 15

నమస్కరోమి దేవేశ త్రాహిమాం జగదీశ్వర ।
శతృమధ్యే సభామధ్యే గ్రామమధ్యే గృహాంతరే ॥ 16

## శ్రీ సుదర్శన కవచము

సౌదర్శనుజ్జిహనా దిశి విదిశి తిరస్కృత్య సావిత్రీమర్చిః
బాహ్య బాహ్యేస్థకారక్షత జగదగదజ్కార భూమ్నా స్వధామ్నా।
ధోఃఖర్జూదూర గర్జ దివబుధ రిపు వధూ కంఠ వైకల్య కల్యా
జ్వాలా జాజ్వల్యమానా వితరతు భవతాతం వీప్సయాభీప్సితాని॥

యస్యస్మరణ మాత్రేణ విత్రవన్తి సురారయః।
సహస్రార! నమస్తుభ్యం విష్ణు పాణితలాశ్రయ॥ 1

శృణు ష్వేహ ద్విజశ్రేష్ఠ! పవిత్రం పరమాద్భుతం।
సౌదర్శనం తు కవచం దృష్ట దృష్టార్థ సాధకమ్॥ 2

శిర స్సుదర్శనః పాతు లలాటం చక్రనాయకః।
ఘ్రూణం పాతు మహాదైత్యరిపు రవ్యాత్ దృశౌ మమ॥ 3

సహస్రార శ్రుతింపాతు కపోలం దేవవల్లభః।
విశ్వాత్మా పాతు మే వక్త్రం జిహ్వాం విద్యామయో హరిః॥ 4

కంఠం పాతు మహాజ్వాలః స్కంధే దివ్యాయుధేశ్వరః।
భుజై మే పాతు విజయీ కరౌ కైటభనాశనః॥ 5

షట్కోణ సంస్థితః పాతు హృదయం ధామ మామకం।
మధ్యంపాతు మహావీర్య త్రినేత్రోః నాభిమండలమ్॥ 6

సర్వాయుధమయం పాతు కటిం శ్రోణీం మహాద్యుతిః।
సోమసూర్యాగ్నినయనః ఊరూ పాతు చ మామకౌ॥ 7

గుహ్యంపాతు మహామాయాః జానునీ తు జగత్పతిః।
జంఘే పాతు మమాజస్రం అహిర్బుధ్న్యః సుపూజితః॥ 8

గుల్ఫౌ పాతు విశుద్ధాత్మా పాదౌ పరపురంజయః।
సకలాయుధ సంపూర్ణః నిఖిలాంగం సుదర్శనః॥ 9

య ఇదం కవచం దివ్యం పరమానంద దాయినం।
సౌదర్శన మిదం యో వై సదా శుద్ధః పఠేన్నరః॥ 10

తుస్యార్థ సిద్ధి ర్విపులా కరస్థా భవతి ధృవం।
కూష్మాండచండ భూతాద్యాః యేచ దుష్టాః గ్రహాత్కృతాః॥ 11

పలాయన్తే నిశం భీతాః వర్మణోస్య ప్రభావతః।
కుష్టాపస్మార గుల్మాద్యాః వ్యాధయః కర్మ హేతుకాః॥ 12

నశ్యన్త్యే తన్మంత్రితాంబుపానాత్ సప్తదినావధి।
అనేన మంత్రితాం మృత్స్నాం తులసీమూల సంస్థితామ్॥ 13

లలాటే తిలకం కృత్యా మోహయేత్ త్రిజగన్నరః।
వర్మణోస్య ప్రభావేన సర్వాన్కామా నవాప్నుయాత్॥ 14

సుదర్శన కవచం సంపూర్ణమ్ ॥

గమనాగమనే చైవ త్రాహిమాం భక్తవత్సల। త్వంచిత్తం త్వంమానసంచ త్వం బుద్ధిస్త్వం పరాయణమ్॥
కర్మణా మనసాచైవ త్వం బుద్ధిశ్చ యథాసదా। జ్వరభయం ఛింది సర్వజ్వరభయం ఛింది గ్రహభయం
ఛింది సర్వశత్రున్నివత్యాపి సర్వవ్యాధి నివారణమ్॥ అస్య రుద్రలోకం సగచ్ఛతి శ్రీ రుద్రలోకం సగచ్ఛత్యోన్నమ ఇతి॥

**సర్వమనోభీష్టములు సిద్ధింపచేయగల ఈ రుద్రకవచం నిత్యము పారాయణ చేసి వర్ధిల్లెదరుగాక. ఇది లోకకళ్యాణార్థం దూర్వాస మహాముని రచించినది. దూర్వాస మహాముని పేరు తలచి వస్త్రదానం చేయండి - మంచిది. కోపాన్ని అదుపులో వుంచుకోండి. శక్తి పెరుగుతుంది.**

\- ములుగు సిద్ధాంతి

### లక్ష్మీ కటాక్షం

ఇది ఒక విశిష్టమైన దేవతావృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీఆవాహన చేసి పవిత్రమైన సమిధలతో స్వాతినక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమభస్మంలో కొన్ని విశిష్టమైన, ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికలభస్మాన్ని కలుపుతారు. దీనిని ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనివల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుందని మహర్షుల ఉవాచ.


**నిందుకుండ తొనకనట్లే అల్పుల మాటలకు ధీరులు ప్రతిస్పందించరు.**

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## శ్రీ వేంకటేశ్వర వజ్ర కవచం

**మార్కండేయోవాచః**


నారాయణం పరంబ్రహ్మ సర్వకారణ కారణం ।
ప్రపద్యే వేంకటేశాఖ్యం తదేవ కవచంమమ ॥
సహస్రశీర్షా పురుషో వేంకటేశ శ్శిరోవతు ।
ప్రాణేశః ప్రాణనిలయః ప్రాణం రక్షతు మే హరిః ॥
ఆకాశరాట్ సుతానాథ ఆత్మానం మే సదావతు ।
దేవదేవోత్తమః పాయాద్దేహం మే వేంకటేశ్వరః ॥
సర్వత్ర సర్వకాలేషు మంగాంబాజానిజేశ్వరః ।
పాలయే న్మామకం కర్మసాఫల్యం నః ప్రయచ్ఛతు ॥
య ఏ ద్వజ్రకవచ మభేద్యం వేంకటేశ్వరః ।
సాయం ప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః ॥



## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఆదిశంకరులు మార్గం చూపిన అద్వైత సిద్ధాంతము అందరికీ ఆమోదయోగ్యమై, ఆచరణీయ ములై హిందూ ధర్మశాస్త్ర వైభవాన్ని ఉద్దీప్తం చేసింది. అయ్యప్ప దీక్ష పూనడం ఆదిశంకరుల సిద్ధాంతాన్ని పాటించడమే. శివకేశవుల అభేదభావాన్ని తెలియజేసే పరమాత్మ స్వరూపమే శ్రీ అయ్యప్ప. అయ్యప్ప దీక్ష చేసినవారికి దీర్ఘకాలిక రోగాలు, ఆస్మా వంటి మొండి రోగాలు మటుమాయం కావడం ఆశ్చర్యం కాదు. పెళ్ళికాని ఆడపిల్లల సోదరులు దీక్ష చేయడం వల్ల సహోదరి వివాహం నిస్సంశయం. మతసామరస్యానికి అయ్యప్ప దీక్ష ఓ నిదర్శనం. హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నంగా వావర్ స్వామిని ముందుగా దర్శించి విభూది ప్రసాదంగా తీసుకొనడం భక్తుల ఆనవాయితీ. అయ్యప్ప – భక్తులను ఉద్ధరించడమే గాక దక్షిణ భారతంలోని అనేక దేవాలయాలకు మహర్దశ కల్పించాడు. అయ్యప్ప భక్తులు మారుమూల దేవాలయాలను కూడా సందర్శించడంతో దక్షిణ భారతంలో అనేక దేవాలయాలకు నూతన శోభ వచ్చింది. ఏలిననాటి శని కాలంలో అత్యంత శుభ ఫలితాలు పొందడానికి శ్రీ అయ్యప్పస్వామి కరుణే కారణం.

## సూర్యాష్టకమ్



ఆది దేవ ! నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర !।
దివాకర ! నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే ॥

సప్తాశ్వరథమారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్।
శ్వేత పద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

లోహితం రథ మారూఢం సర్వలోకపితామహమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మ విష్ణు మహేశ్వరమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

బృంహితం తేజసాం పుంజం వాయుమాకాశమేవ చ ।
ప్రభుం చ సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

బంధూకపుష్పసంకాశం హారకుండల భూషితమ్।
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

తం సూర్యం లోకకర్తారం మహాతేజః ప్రదీపనమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

తం సూర్యం జగతాం నాథం జ్ఞానవిజ్ఞానమోక్షదమ్।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్॥

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనమ్ ।
అపుత్రో లభతే పుత్రం దరిద్రో ధనవాన్ భవేత్॥

### రాజతాంబూలము

నిత్య పూజలలో, వివాహానికి వచ్చిన అతిథులకు మరియు శుభకార్యాలలో, నోములు, వ్రతాలలో అతిథులకు, ముత్తైదువులకు ఇవ్వడానికి, దైవకార్యక్రమాలలో ఉపయోగించదగినది, ఇవ్వదగినది. ఇది రాజతాంబూలం. సాంప్రదాయబద్ధమైన తాంబూలం. ఇది ప్రతినిత్యం పూజలలో ఉపయోగించదగినది. శంఖుస్థాపన, గృహప్రవేశం, ఓణీల పండగ వీటన్నింటిల్లోనూ ఉపయోగించదగిన పవిత్రమైన తాంబూలం. లలితాసహస్ర నామాలలో అంతర్గతంగా చెప్పబడ్డ విశేషమైన తాంబూలం. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రం ఈ ప్రథమతాంబూలం. అందరికి సమస్త శుభాలను చేకూరుస్తుంది ఈ తాంబూలం. దీనిని పూజలలో నివేదనగా సమర్పించి తదుపరి ప్రసాదంగా స్వీకరించాలి. ఇది ద్వాపరయుగం నాటిది. రాజసూయయాగం చేసిన ధర్మరాజు శ్రీకృష్ణునకు ఇచ్చిన తాంబూలం ఇదే.

క్రోధం ఆయుష్షును హరించి వేస్తుంది.

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## శ్రీ తులసీ ధ్యానము

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతా
యదగ్రే సర్వవేదాశ్చ తలుసీంత్వాం నమామ్యహం

# అష్టలక్ష్మీ స్తోత్రములు

## 1. ఆదిలక్ష్మీ

సుమనస వందిత సుందరి మాధవి చంద్ర సహోదరి హేమమయే
మునిగణ వందిత మోక్షప్రదాయిని మంజులభాషిణి వేదనుతే
పంకజవాసిని దేవసుపూజిత సద్గుణవర్షిణి పాదయతే
జయజయ హే మధుసూదన కామిని ఆదిలక్ష్మీ జయ పాలయమామ్ ॥

## 2.ధాన్యలక్ష్మీ

అయికల్మశనాశిని కామిని వైదికరూపిణి వేదమయే ।
క్షీరసముద్భవ మంగళరూపిణి మంద్రనివాసిని మంద్రనుతే ।
మంగళదయిని అంబుజవాసిని దేవగణాశ్రిత పాదయుతే ।
జయజయహే మధుసూదనకామిని ధాన్యలక్ష్మీ జయ పాలయమామ్ ॥

## 3. ధైర్యలక్ష్మీ

జయవరవర్షిణి వైష్ణవి భార్గవి మంద్రస్వరూపిణి మంత్రమయే ।
సుగణపూజిత శీఘ్రఫలప్రద జ్ఞానవికాసిని శాస్త్రనుతే ।
భవభయహారిణి పాపవిమోచని సాధుజనాశ్రిత పాదయుతే ।
జయజయహే మధుసూదనకామిని ధాన్యలక్ష్మీ జయ పాలయమామ్ ॥

## 4. గజలక్ష్మీ

జయజయ దుర్గతినాశిని కామిని సర్వఫలప్రద శాస్త్రమయే ।
రథగజతురగ పదాతిసమావృత పరిజనమండితలోకనుతే ।
హరిహర బ్రహ్మసుపూజిత సేవిక తాపవినారిణి పాదయుతే ।
జయజయహే మధుసూదనకామిని శ్రీగజలక్ష్మీ జయ పాలయమామ్ ॥

## 5. సంతానలక్ష్మీ

అయి గజ వాహిని మోహిని చక్రిణి రాగవివర్ధిని జ్ఞానమయే ।
గుణగణ వారిధిలోకహితైషిణి సప్తస్వరపర గానసుతే ।
సకల సురాసుర దేవమునీశ్వర మానవ వందిత పాదయుగే ।
జయజయ హేమధుసూదనకామిని సంతానలక్ష్మీ జయపాలయమామ్ ॥

## 6. విజయలక్ష్మీ

జయకమలాసని సద్గతిదాయిని జ్ఞానవికాసిని గానమయే ।
అనుదినమర్చిత కుంకుమ ధూసర భూషిత వాసిత వాద్యనుతే ।
కనకధారాస్తుతి వైభవ వందిత సంకరదేశిక మాన్యపదే ।
జయజయ హేమధుసూదనకామిని విజయలక్ష్మీ జయపాలయమామ్ ॥

## 7. విద్యాలక్ష్మీ

ప్రణతసురేశ్వరి భారతి భార్గవి శోకవినాశిని రత్నమయే ।
మణిమయభూషిత కర్ణవిభూషణ శాంతిసమావృత హాస్యముఖే ।
నవనిధిదాయిని కలిమలహారిణి కామ్యఫలప్రద హాస్యయుతే ।
జయజయ హేమధుసూదనకామిని విద్యాలక్ష్మీ జయపాలయమామ్ ॥

## 8. ధనలక్ష్మీ

ధిమిధిమిదిందిమి దింధిమి దింధిమి దుందుభినాద సంపూర్ణమయే ।
గుమగుమగుంగుమగుంగుమగుంగుమశంఖ నినాద సువాద్యనుతే ।
వేద పురాణేతిహాస సుపూజిత వైదికమార్గ ప్రదర్శయుతే ।
జయజయ హేమధుసూదనకామిని శ్రీధనలక్ష్మీ జయపాలయమామ్ ॥

## శ్రీవేంకటేశ్వర ప్రార్థన

శ్లో॥ శ్రీయః కాంతాయ కల్యాణ నిధయే నిధయే ర్థినామ్
శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్
కల్యాణాద్భుత గాత్రాయ కామితార్థ ప్రదాయినే
శ్రీమద్వేంకట నాధాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## శ్రీరామ మంగళ శ్లోకములు

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాత్మనే ।
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్ ॥

శ్లో॥ వేదాంత వేద్యాయ మేఘశ్యామల మూర్తయే ।
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్ ॥

శ్లో॥ విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతే ।
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్ ॥

శ్లో॥ పితృభక్తాయ సతతం బ్రాతృభిస్సహసీతయా ।
వందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్ ॥

శ్లో॥ త్యక్త సాకేత వాసాయ చిత్రకూట విహారిణే ।
సేవ్యాయ సర్వయమినాం ధీరోదాత్తాయ మంగళమ్ ॥

శ్లో॥ సౌమిత్రిణాచ జానక్యాచాపబాణాసిధారిణే ।
సంసేవ్యాయ సర్వయమినాం ధీరోదాత్తాయ మంగళమ్ ॥

శ్లో॥ దండకారణ్య వాసాయ ఖండితామరశత్రవే ।
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్ ॥

శ్లో॥ సాదరం శబరీ దత్త ఫల మూలాభిలాషిణే ।
సౌలభ్య పరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మంగళమ్ ॥

శ్లో॥ హనుమత్సహవేశాయ హలీశాభీష్టదాయినే ।
వాలి ప్రమధనాయాస్తు మహాధీరాయ మంగళమ్ ॥

శ్లో॥ శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘిత సింధవే ।
జిత రాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్ ॥

శ్లో॥ అసాధ్యనగరీం దివ్యామభిషిక్తాయ సీతాయా ।
రాజాధిరాజ రాజయ రామభద్రాయ మంగళమ్ ॥


శ్లో॥ మంగళాశాసనపరై ర్మదాచార్య పురోగమైః ।
సర్వైశ్చపూర్వైరాచార్యైస్సత్కృతాయాస్తు మంగళమ్ ॥

శ్లో॥ కావేరి వర్ధతాం కాలే కాలే వర్షతు వాసవః ।
శ్రీరంగనాథో జయతు శ్రీరంగ శ్రీశ్చ వర్ధతామ్ ॥

## దీపారాధన

హిందువుల దేవతార్చనా విధానంలో దీపము అతి ముఖ్యమైనది. భగవంతునికి సమర్పించే షోడశోపచారములలో మిక్కిలి ప్రాధాన్యత కలిగినటువంటి దీపము పరంజ్యోతి. పరబ్రహ్మ రూపము, లక్ష్మీస్వరూపము అయివున్నది. సమస్త కర్మల యందు దీపారాధన యొక్క అవసరము ఎంతైనా వున్నది. దీపము శక్తి స్వరూపము. అందువలననే హిందువుల అన్ని శుభా శుభకార్యములలో అగ్నికి, అగ్నిసాక్షికి అంతటి ప్రాముఖ్యత కలిగినది. దీపారాధన జ్యోతిస్వరూపాసన అనుటలో ఎట్టి అతిశయోక్తి లేదు. శ్రీలక్ష్మీ, శ్రీగౌరి, మహాసరస్వతి ముగ్గురమ్మలు అరుంధతికి ఉపదేశించినది జ్యోతిర్యుపాసనే (దీపారాధన) అందుకే దీపారాధన మిక్కిలి మహిమాన్వితమైనది. అనేక మంది సమకాలీన స్త్రీలకు దీపారాధన విధి విశిష్ఠతను జ్యోతిర్యుపాసనను అరుంధతి ఉపదేశించినది. అయిదు వత్తులతో దీపారాధన యందు ఒక్కొక్క వత్తికి ఒక్కొక్క విశిష్టత కలిగియున్నది. అవి వరుసగా

| | |
|---|---|
| మొదటి వత్తి | జీవితాశయము, భర్త |
| రెండవ వత్తి | సంతాన యోగక్షేమములు |
| మూడవ వత్తి | పుట్టింటి, మెట్టినింటివారి క్షేమమునకు |
| నాల్గవ వత్తి | కీర్తిప్రతిష్ఠలు, గౌరవ ప్రాప్తి |
| ఐదవ వత్తి | సర్వారిష్ఠములు, దుఖములు, ఉపశమనానికి |



వేరుశనగ నూనె దీపారాధనకు పనికిరాదు. ఒకే వత్తితో దీపారాధన అమంగళము. అష్టమూలికాతైలం దీపారాధనకు విశిష్ఠమైనది, ఉత్తమమైనది. లక్ష వత్తులనోము కార్తీకమాసంలో దీపారాధన, దీపావళి రోజున ప్రమిదలతో దీపాలను వెలిగించుట, వంశ అభివృద్ధికి, దుఃఖోపశమనానికి, ఆయురారోగ్య ప్రాప్తికి, ధన, అధికార లబ్ధికి, ఇహ పరములకు దీపారాధన ముఖ్యమైనది. తైలము, వత్తులు, వివిధ రకముల నారలు వేరువేరు ఫలితాలు కలిగియున్నవి. లక్ష్మీప్రమిదలు అగ్రస్థానం.



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

## వీరభద్ర స్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతరాం - హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిభస జ్వాలమాలావృతాంగమ్
భద్రకాళీ ప్రియాయ శ్రీ వరీభద్రం నమామి ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర ॥

## శ్రీ కృష్ణనామ మహత్యం

శ్రీకృష్ణున్ని స్మరించిన వారికి పది అశ్వమేధయాగాలు చేసిన ఫలం కలుగుతుందని భారతం చెబుతోంది. యాగాలు, యజ్ఞాలు చేసిన వారికి మరలజన్మ ఉంటుంది గాని కృష్ణనామస్మరణం చేసే వారికి మాత్రం మరల జన్మ ఉండదు. కృష్ణకృష్ణ అంటూ అనుక్షణం జపించే వారు సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ స్వరూపమే అవుతారు.

## తులసి

ప్రాత్ణకాలం నిద్రలేవగానే తులసిని చూసి నమస్క రించిన వారికి సకల తీర్థములు దర్శించిన పుణ్యఫలం లభిస్తుంది. తులసికోట ఉన్నచోట శ్రీలక్ష్మీనారాయణు లు కొలువై ఉ ంటారు. కనుక ఎవరి ఇంట తులసి కోట ఉంటుందో ఆ ఇల్లు పుణ్యక్షేత్రమై వర్ధిల్లుతుంది. నిత్యం భక్తితో తులసి చెట్టు దగ్గర సంధ్యాసమయంలో దీపం వెలిగించిన వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుంది.

## నక్షత్రాలకు మాంగల్య ప్రదాత పరమేశ్వరుడు

దక్షుని శాపం వలన చంద్రుడు మృత్యువుకు చేరువ అయ్యాడు. అట్టి విపత్కర సమయంలో చంద్రునికి అభయం ఇచ్చి ప్రాణప్రదానం చేశాడు. పరమేశ్వరుడు. 27 నక్షత్రాలకు భర్త చంద్రుడు. చంద్రుని కాపాడి తన సౌభాగ్యాన్ని నిలబెట్టిన పరమేశ్వరుని పట్ల నక్షత్రాలకు అచంచలమైన భక్తి విశ్వాసాలు నెలకొన్నాయి. నక్షత్రాలకు మాంగల్య ప్రదాత మహాదేవుడే. జన్మలగ్నవశాత్తు, చంద్రలగ్నవశాత్తు నక్షత్రాలకు శాంతి చేయవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు నక్షత్ర శాంతితో పాటు రుద్రాభిషేకం చేయించడం చాలా మంచిది. మాంగల్య ప్రదాత అయిన పరమేశ్వరునికి అభిషేకం జరగటం వలన నక్షత్ర శాంతి క్రతువు మంచి ఫలితాలను ఇస్తుంది. ఇది గమనించవలసిన విషయం.

## మహిమాన్వితమైన వివిధ ద్వాదశులు

పరమ పవిత్రమైన ఏకాదశి తిథి విష్ణు ప్రీతికరమైనది. ఈ రోజు ఉపవాసం అర్చన దానం జపం గో పూజ విశేషమైనవి. ఏకాదశి ఉపవాసం వలన శ్రీమహావిష్ణు కటాక్షం లభిస్తుంది. ఏకాదశి యొక్క ఉపవాసాన్ని ద్వాదశి తిథినాడు విడువాలి. దీనిని పారణ అంటారు. ద్వాదశి రోజు విష్ణువును పూజించి స్వామి వారికి వివిధ భోగాలు నివేదన చేసి అతిథికి అన్నం పెట్టిన తరువాత ద్వాదశి ఘడియలు దాటకుండా తాను భుజించాలి. శక్తిలేని వారు ఈ క్రింద సూచించిన విధంగా ఆయా మాసాలలో వచ్చే ద్వాదశలలో శ్రీమహావిష్ణువును పూజించినా మంచి ఫలితం ఉంటుంది.

| | | |
|---|---|---|
| 1. | చైత్ర శుద్ధ ద్వాదశి | వామనావతారుడైన విష్ణువును పూజించాలి |
| 2. | వైశాఖ శుద్ధ ద్వాదశి | పరశురామావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 3. | జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి | శ్రీరామావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 4. | ఆషాఢ శుద్ధ ద్వాదశి | శ్రీకృష్ణావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 5. | శ్రావణ శుద్ధ ద్వాదశి | బుద్ధావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 6. | భాద్రపద శుద్ధ ద్వాదశి | కల్క్యవతారుడైన విష్ణువును పూజించాలి. |
| 7. | ఆశ్వీయుజ శుద్ధ ద్వాదశి | పద్మనాభుడైన విష్ణువును పూజించాలి. |
| 8. | కార్తీక శుద్ధ ద్వాదశి | వరాహరూపుడైన విష్ణువును పూజించాలి. |
| 9. | మార్గశిర శుద్ధ ద్వాదశి | మత్స్యావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 10. | పుష్యశుద్ధద్వాదశి | కూర్మావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 11. | మాఘశుద్ధ ద్వాదశి | వరాహావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 12. | ఫాల్గుణ శుద్ధ ద్వాదశి | నృసింహావతారుడైన విష్ణువును పూజించాలి. |

## విశేషమైన ద్వాదశులు మరికొన్ని -

పుష్యమి నక్షత్రంతో కూడిన ద్వాదశి జయ అనబడుతుంది.
శ్రవణా నక్షత్రంతో కూడిన ద్వాదశి విజయ అనబడుతుంది.
పునర్వసు నక్షత్రంతో కూడిన ద్వాదశి జయంతి అనబడుతుంది.
రోహిణి నక్షత్రంతో కూడిన ద్వాదశి పాపనాశిని అనబడుతుంది.



For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro